MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 29-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# ప్రజానేతకు పదవేదీ..?

**ప్రజల మనిషి జిన్నారెడ్డి కి పట్టం కట్టేది ఎప్పుడు..? నిస్వార్థ నాయకుడు... నిరంతర ప్రజా సేవకుడు**

**అధికారంలో లేకున్నా...జనంతోనే ఉన్నాడు స్వంత ఆస్తులు అమ్ముకుని పార్టీకి సేవలు**


**నిజాయితీగా సేవ చేయడమే జిన్నారెడ్డి నైజం**

**నాయకులు మొదలు కార్యకర్త వరకు ఎందరికో జిన్నారెడ్డి చేయూత**

**ప్రజల బాధలో భాగస్వామ్యం... ఆపదలో అండగా**

**సాయం చేసేందుకు ఎప్పుడు ముందుండే జిన్నారెడ్డి**

**జిన్నారెడ్డి సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకోవాలి, ఉన్నత పదవి ఇవ్వాలి అభిమానుల ఆకాంక్ష**



ప్రజా క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజల మన్ననలు పొందే నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడు జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి కి ఉన్నత పదవులు లభించాలని, కాంగ్రెస్ పార్టీ వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని అభిమానులు , కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులకు పదవులు దక్కడం వల్ల ప్రజా సంక్షేమం మరింత మెరుగుపడుతుందని, ఇది ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుందని అభిమానులు, పార్టీ నాయకులు బలంగా కోరుతున్నారు. సాయం అందించేందుకు ఎల్లవేళలా నేనున్నా అంటూ ప్రతి సందర్భంలోనూ సాయం అవసరం ఉన్న ప్రతి చోట తన వంతు సహకారం అందిస్తూ వస్తున్నారు జిన్నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి.

క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్

2లో

## ఎల్బీ నగర్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కంటే చలాన్ల వసూళ్ల పైనే దృష్టి..!

- ట్రాఫిక్ నియంత్రణను వదిలేసి, రోడ్ల మూలల్లో నక్కి ఫోటోలు తీయడం
- వాహనాలను ఆపి గంటల తరబడి వేచి ఉండేలా చేయడం
- ప్రజలను వేధించడం ఆపి, మిత్ర పోలీసులా వ్యవహరించాలి
- సామాన్య వాహనదారుల ఆవేదన..!

4లో

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మున్సిపల్ కార్యాలయంలో వార్షిక బడ్జెట్ సమావేశం
- వేసవి తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి...
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

# ప్రజానేతకు పదవేదీ..?



రాజకీయాల్లో ఉన్నత పదవులకు అన్ని అర్హతలు ఉన్నా రాజకీయ సమీకరణల నేపథ్యంలో సరైన అవకాశాలు లభించకున్నా ప్రజాసేవలో నేనున్నానంటూ ఇటు రాజకీయంగా, వ్యక్తిగతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గంలో ప్రత్యేక స్థానాన్ని పొందుతున్నారు.పదవి ఉన్నా...లేకున్నా... నాటి నుండి నేటి వరకు మొక్కవోని ధైర్యం, పార్టీ గుర్తిస్తుంది అనే నమ్మకం,ఎల్లప్పుడూ ప్రజల కోసం నేనున్నా ప్రజలకు సేవ చేసేందుకు, వారికి ఎల్లప్పుడూ అండదండగా నిలిచేందుకు, పదవి ఉన్నా, లేకున్నా, అనునిత్యం ప్రజల మధ్యలోనే నేనుంటున్నానంటూ కొన్నేండ్లుగా జిన్నారెడ్డి ఫౌండేషన్ ద్వారా పేద, మధ్యతరగతి , యువతకు సహాయ, సహకారాలు అందిస్తున్నారు జిన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి.సాధారణంగా పెద్ద పదవుల్లో ఉన్నవారు ప్రజలకు దూరంగా ఉంటారనే విమర్శ ఉంటుంది. కానీ జిన్నారెడ్డి ఏ పదవిలో ఉన్నా, లేకపోయినా సామాన్యులకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే 'గ్రౌండ్ లెవల్ లీడర్ "అని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.

**జిన్నారెడ్డి నేపథ్యం, రాజకీయ ప్రస్థానం**

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉమ్మడి నేరేడుచర్ల మండల మూసిఒడ్డు సింగారం లో జన్మించిన శ్రీనివాస్ రెడ్డి న్యాయవాద విద్యను అభ్యసించి వృత్తిపరంగా సేవలందిస్తూనే కాంగ్రెస్ పార్టీలో గత మూడు దశాబ్దాలుగా సేవలందిస్తూ వైఎస్ కుటుంబ సభ్యులతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి హుజూర్నగర్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాల్లో తన వంతు సహకారం అందిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుగా సేవలందిస్తూ వస్తున్నారు.



**జిన్నారెడ్డి ఫౌండేషన్ ద్వారా సేవలు**

ప్రజా సేవే లక్ష్యంగా ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు.చిన్న సమస్య మొదలు, విద్య, ఆరోగ్యం, క్రీడలు, శుభకార్యాలు, అశుభకార్యాలు, రాజకీయ అవసరాలు అనేకమందికి సహకార అందిస్తూ వస్తున్న జిన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దలు మంచి ఉన్నత అవకాశాలు కల్పించాలని అభిమానులు కోరుతున్నారు.

**విశ్వసనీయతకు మారుపేరు జిన్నారెడ్డి**

రాజకీయాల్లో పార్టీలు మారడం, ఫిరాయింపులు చేయడం ఈ రోజుల్లో సర్వసాధారణం కానీ దశాబ్దాలుగా ఒకే సిద్ధాంతానికి కట్టుబడి ఉండి కాంగ్రెస్ జెండాను మోస్తు నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుండి నేటి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వరకు వారి ఆచరణ ను పాటిస్తున్నారు."నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే వ్యక్తికి పదవి ఇస్తేనే కదా వ్యవస్థ బాగుపడేది" అనేది సామాన్యులు మాట.

**అపార రాజకీయ అనుభవమే పెట్టుబడి**

అపార అనుభవం ఉండి రాజకీయాన్ని మార్చగలిగే సత్తా, తెలివి ఉండి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందరి పరిచయాలు చూసిన వ్యక్తి కావడంతో, క్షేత్రస్థాయిలో ఏ సమస్యకు ఎలాంటి పరిష్కారం కావాలో ఆయనకు బాగా తెలుసు. అందుకే ఆయనను రాష్ట్ర స్థాయికి పంపితే, అది జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.

**నాటి నుండి నేటి వరకూ ఉత్తమ్ తోటే ప్రయాణం**

**నియోజక వర్గం నాయకులు , అభిమానులు,ప్రజల డిమాండ్**

జిన్నారెడ్డి కి రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడం అంటే కేవలం ఆయనకు ఇచ్చే గౌరవం మాత్రమే కాదు, ఆయనను నమ్ముకున్న వేలాది మంది కార్యకర్తలకు, ప్రజలకు ఇచ్చే గుర్తింపు అని నీతి, నిజాయితీ లకు నిలువెత్తు నిదర్శనం అని, నిబద్ధత గల నాయకుడిగా ఉన్న జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు పార్టీ అధిష్ఠానంపై ఉంది. ప్రజల ఆకాంక్ష నెరవేరితే, అది జిల్లా, నియోజకవర్గ రాజకీయాల్లో ఒక కొత్త వెలుగును నింపుతుందనడంలో సందేహం లేదు.

ముందుకు తీసుకెళ్తున్న ఆయన తీరు యువతను ఆకర్షిస్తోంది.

**స్థానిక నాయకులకు దిక్సూచి నేత .. ఆపదలో అండగా**

స్థానిక నాయకులకు దిక్సూచిగా నిలుస్తూ, తన సొంత డబ్బులతో ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే నాయకుడు జిన్నారెడ్డి.పార్టీ నుండి ఏమి ఆశించకుండా తన సొంత ఖర్చులతో కష్టకాలంలో చొరవ తీసుకుని సాయం చేయడం, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడం, అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించడం, మరియు పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ద్వారా ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఎందరో కార్యకర్తలను నేతలుగా మలచిన ఘనత ఆయనది. నేడు ఆయన సహాయం పొందిన నాయకులు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులలో ఉన్నారు. అలాంటి నాయకులకు పార్టీ సముచిత స్థానం ఇచ్చి ఉన్నత పదవులు కల్పిస్తే మంచిదని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు.

## మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

గండిపేట(క్రైం మిర్రర్): మూసీ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తూ ఉద్యమిస్తుందని మణికొండ యువత విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్, భారత రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు అజయ్‌లు అన్నారు. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో నిర్వహించే మూసీ ప్రక్షాళన అవగాహన సదస్సులో మణికొండ నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో వెంకట్ చకిలం, సాయితేజ, ప్రశాంత్, తేజ బుపతి, ధనరాజ్, సచిన్, శివముదిరాజ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మాధవినగర్‌లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

గండిపేట(క్రైం మిర్రర్): మాధవి నగర్ లో శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాలు అత్యంత వైభవంగా భక్తి పరవశంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర వేడుకలను దర్శించేందుకు మాధవి నగర్ కాలనీ తో పాటు పరిసర ప్రాంతాలైన హైదర్షకోట్ డివిజన్ ప్రజలు భారీగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయి, భక్తుల ఆనందోత్సవాల మధ్య శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణం వైభవంగా జరిగింది. అనంతరం నిర్వహించిన శ్రీ సీతారాముల వారి ఊరేగింపు పురవీధుల గుండా అంగరంగా వైభవంగా సాగి, భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి గ్రామపంచాయతీ గంధం గూడ, బైరాగి గూడా,పీరాంచేరు మాజీ సర్పంచ్, కార్పొరేటర్ రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ మాధవి నగర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం అభివృద్ధి కోసం గజ స్థంభం నిర్మాణాన్ని తన వంతు విరాళంగా సమకూరుస్తానని ప్రకటించారు. ఈ ఉదారమైన నిర్ణయం భక్తుల హర్షధ్వానాల మధ్య స్వాగతం పొందింది. సమాజ సేవలో ఆయన చూపిన చిత్త శుద్ధి దాతృత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని భక్తులు ప్రశంసించారు. రావుల కోళ్ల నాగరాజ్ గారి ఈ సేవా భావాన్ని మాధవి నగర్ ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు హర్షిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు

- భూమిపూజ నిర్వహించిన సూరారం స్థానిక నాయకులు




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉపసర్పంచ్ చల్ల చిన్నన్న వార్డ్ సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి చల్ల మహేష్, రవిసాగర్ మరియూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ కార్యదర్శి అంజలి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నాలుగవ వార్డ్ సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. ఇప్పటికే గృహ నిర్మాణ శాఖ జిల్లాలో లబ్దిదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నమూనా ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఈ పనులు స్లాబు దశకు చేరుకున్నాయి. ఈ ఇంటి నమూనా ఆధారంగా లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందులో నిర్మాణ దశలో భాగంగా బేస్మెంటు, స్లాబు, చివరి దశ పనులకు సంబంధించి మూడు దశల్లో లబ్దిదారులకు బిల్లులు చెల్లించనున్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు సామాగ్రి అందజేత : ఎస్బిఐ సహకారం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఎపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు ఎస్బిఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ ఆక్టివిటీస్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్ బి ఐ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు కావలసినటువంటి వస్తువులను ఎల్ఈడి టీవీ,రైస్ కుక్కర్,వాటర్ ఫిల్టర్,స్టీల్ ప్లేట్లు, గ్లాసులు,బౌల్స్,అలాగే ప్రీ స్కూల్ సంబంధించి వర్క్ బుక్స్,నోట్ బుక్స్,పెన్సిల్స్,ఆట వస్తువులు తదితర సామాగ్రిని అందజేయడం జరిగింది. మిత్ర హోల్ స్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి ప్రీస్కూల్ మెటీరియల్ అందజేసి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పిల్లలకు విద్యా పోషణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంతంగి ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ క్రాంతికుమార్,గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్,ఉప్పర సైదులు,సర్ర వెంకన్న,అంగన్వాడీ టీచర్లు డి ధనలక్ష్మి,అంశమ్మ , పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బత్తులవాణి



**చౌటుప్పల్, మార్చి 28, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో పొరుగు రాష్ట్రాల వారి వల్ల ఇబ్బందులను కాలనీవాసులు ఎదుర్కొంటున్నారని వెంటనే వారిని ఖాళీ చేయించి కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ గౌడ్ చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు పద్మశాలి కాలనీలో పలు ఇండస్ట్రీలలో పని చేసే పొరుగు రాష్ట్రాల వారు కిరాయి నివాసాలలో ఉంటున్నారన్నారు.వీరందరూ మాదకద్రవ్యాలకు అలవాటు పడి కాలనీలో నివసిస్తున్న ప్రజానీకానికి ఇబ్బందులు సృష్టిస్తున్నారని తెలిపారు.వెంటనే కిరాయి నివాసాలలో ఉన్న యజమానులకు పిలిపించి అట్టివారిని కాలనీ నుండి ఖాళీ చేయించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. మునుముందు వీరి వలన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఎన్ని అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయని వెంటనే వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో వారితో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 546 కేసులు పరిష్కారం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 546 కేసులకు పరిష్కారం లభించింది.శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత,సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి సత్తయ్య లు కలిసి కోర్టు హల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో సివిల్, క్రిమినల్,బ్యాంకు,ప్రీ లిటిగేషన్,ఇతర ప్రీ లిటిగేషన్,పెట్టి కేసులు పరిష్కరించుకున్నారుబ్యాంక్ కేసులు,ప్రీ లిటిగేషన్ కేసుల ద్వారా 5,18,350/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు.అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు,పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది,కోర్టు సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేముల వీరేశంకు శుభాకాంక్షలు తెలియజేసిన :కళ్లెం నరసింహా

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గం శాసనసభ్యులు వేముల వీరేశం ప్రభుత్వ విప్ గా నియామకం జరగడంతో నల్లగొండ జిల్లా బేడ బుడగ జంగాల నాయకులు కళ్లెం నరసింహా ఆధ్వర్యంలో ఆ కుల సంఘ పెద్దలు నాయకులు ఎమ్మెల్యే వేములను శనివారం నాడు నకిరేకల్ క్యాంప్ ఆఫీసులో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ప్రభుత్వ విప్ రావడంతో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు లాభం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోబేడ బుడగ జంగాల నాయకులు శిరీషాల నరసింహ, కళ్లెం వెంకటేష్,కళ్లెం భాష,శిరీషాల శివ,కళ్లెం ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న సర్వేనెం 20లో గల 10 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆదివాసి కమ్యూనిటీ హాల్ మరియు గ్రంథాలయ బిల్డింగ్ నిర్మాణానికి కేటాయించాలని కోరుతూ తుడుం దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి పోడెం బాబు,రాష్ట్ర ఆదివాసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు కబ్బాక లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు శనివారం మంగపేట తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సారయ్య, నాయకులు బాలయ్య, ఆదినారాయణ, నగేష్, సుధాకర్, లక్ష్మీపతి, మోడెం సత్యం, సతీష్, స్వామి, నరేంద్ర, రాంబాబు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి చైర్మన్‌గా-సర్పంచ్ రేగులగడ్డ స్వామి ఎన్నిక

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ సర్పంచ్ రేగులగడ్డ స్వామి అంగన్వాడి కేంద్ర చైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు. అంగన్వాడి సేవలను మరింత బలోపేతం చేయడానికి గ్రామస్థుల సహకారం అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ ఆర్. సైదమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు, తల్లిదండ్రులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## శ్రీ సీతారామచంద్రస్వామికి చక్ర తీర్థస్నానం

**చౌటుప్పల్, మార్చి 28, క్రైమ్ మిర్రర్ :** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం శ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి లక్ష్మణ హనుమంతులకు చక్రస్నానంతో శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సీతారామ కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహించుకుని స్వామివారి ఉత్సవమూర్తులను శ్రీ సీతరామ లక్ష్మణ హనుమంతుల వారి విగ్రహాలను చక్రస్నానం చేయించి తిరిగి గర్భగుడి ప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, పరకాల వెన్నెల, రవి గౌడ్, తూర్పాటి నరసింహ, గుజ్జులసురేందర్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, నల్ల చంద్రశేఖర్,పండితులు పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్ర లు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 177 వారం అన్నదానం....

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు మరవలేనివి అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం 177వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటిజం చిన్నారుల్లో 'జీర్ణక్రియ-మెదడు' సంబంధంపై అవగాహన

### ప్రత్యామ్నాయ చికిత్సలపై అపోహలు వద్దు

### టీఎస్ఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు


**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి :** ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఉన్న చిన్నారుల్లో ఎదురయ్యే జీర్ణకోశ సమస్యలు, అందుబాటులో ఉన్న ఆధునిక మరియు ప్రత్యామ్నాయ చికిత్సా పద్ధతులపై రెయిన్ బో హాస్పిటల్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్ జైన్ చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. టోటల్ సొల్యూషన్ రిహాబిలిటేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'బియాండ్ మిత్స్' పేరిట ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అభిషేక్ జైన్, టీఎస్ఆర్ఎస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పూజా ఝా నాయర్, న్యూట్రి న్యూరాన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నిరీ శ్రీకాంత్ హాజరయ్యారు. సదస్సులో డాక్టర్ అభిషేక్ జైన్ మాట్లాడుతూ ఆటిజం చిన్నారుల కోసం అందుబాటులో ఉన్న వివిధ ప్రత్యామ్నాయ చికిత్సలను చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా 'ల్యూకోవిరిన్' చికిత్స మరియు దానికి సంబంధించిన 'ఫ్రాట్' పరీక్షల ప్రాధాన్యతను తెలిపారు. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన 'స్టెమ్ సెల్ థెరపీ' ఇంకా పరిశోధన దశలోనే ఉందని, దీనికి ప్రధాన వైద్య సంస్థల నుండి అధికారిక ఆమోదం లభించలేదని తల్లిదండ్రులకు స్పష్టం చేశారు. డాక్టర్ నిరీ శ్రీకాంత్ మాట్లాడుతూ, శరీరంలోని జీర్ణ వ్యవస్థకు, మెదడు పనితీరుకు మధ్య ఉన్న లోతైన సంబంధాన్ని వివరించారు.



పొట్టలోని సూక్ష్మజీవుల సమతుల్యత సజావుగా ఉంటే, అది ఆటిజం ఉన్న పిల్లలలో మానసిక ఎదుగుదలకు, ప్రవర్తనా మార్పులకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.సుమారు 120 మంది తల్లిదండ్రులు మరియు నిపుణులు ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్న ఈ సదస్సులో వైద్యులు పలువురి సందేహాలకు సమాధానం ఇచ్చారు. తల్లిదండ్రులలో ఉన్న ఎన్నో అపోహలను ఈ సదస్సు తొలగించిందని డాక్టర్ పూజా ఝా నాయర్ తెలిపారు.

## ఎల్బీ నగర్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కంటే చలాన్ల వసూళ్ల పైనే దృష్టి..!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ లోని ఎల్ బి నగర్ లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కంటే చలాన్ల వసూళ్ల పైనే ట్రాఫిక్ పోలీసులు ఎక్కువ దృష్టి పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య వాహనదారుల అభిప్రాయం ప్రకారం... హైదరాబాద్ ఎల్బీ నగర్ ట్రాఫిక్ పోలీసులు తరచుగా ట్రాఫిక్ నియంత్రణను పక్కనపెట్టి, రోడ్ల మూలల్లో నక్కి లేదా నిలిచిన వాహనాలను ఫోటోలు తీయడం పైనే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. సామాన్య వాహనదారులను టార్గెట్ చేస్తూ, నిబంధనల పేరుతో భారీగా జరిమానాలు విధిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాహన పత్రాలు అడిగే క్రమంలో కొంతమంది పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, కనీస గౌరవం ఇవ్వడం లేదని వాహనదారులు ఆరోపణలు చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణను వదిలేసి, రోడ్ల మూలల్లో నక్కి ఫోటోలు తీయడం, వాహనాలను ఆపి గంటల తరబడి వేచి ఉండేలా చేయడంపై వాహనదారులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్లను రీచ్ అవ్వడానికే ఇలా చేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు. నగరంలో సరైన పార్కింగ్ సౌకర్యాలు కల్పించకుండా, రోడ్డు పక్కన కాసేపు ఆపిన వాహనాలను, పెట్రోల్ కోసం బంక్ లోకి వెళ్తున్న వాహనాలను అపి రాంగ్ రూట్ లో వస్తున్నావు అంటూ వారికీ ఇష్టం వచ్చినట్లు జరిమానాలు వేస్తూ అదనపు భారం




మోపుతున్నారని జనం వాపోతున్నారు. కొన్ని చోట్ల సిగ్నల్స్ సరిగ్గా పని చేయకపోయినా, పొరపాటున ముందుకు వెళ్లిన వారిపై కూడా కనికరం లేకుండా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొన్నిసార్లు పాత చలాన్ల గురించి తెలియకపోవడం వల్ల వాహనదారులు భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇది వారిపై ఆర్థిక భారాన్ని పెంచుతుంది. "జరిమానాలు విధించడం తప్పు కాదు, కానీ అది కేవలం ఆదాయ వనరుగా మారకూడదు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంపై, రోడ్ల మరమ్మతులపై దృష్టి సారించాలి. ప్రజలను వేధించడం ఆపి, మిత్ర పోలీసులా వ్యవహరించాలి" అని వాహనదారులు కోరుతున్నారు.

## డాక్టరేట్ అందుకున్న చిలుకల శ్రీనివాస్ యాదవ్


**చౌటుప్పల్,మార్చి 28, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సమాజ సేవకుడు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ కి అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గౌరవం లభించింది. అమెరికాలోని ఇంటర్నేషనల్ డేస్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ వారు విద్యా, సామాజిక సేవ రంగాలలో ఆయన చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా విస్తరణకు శ్రీనివాస్ యాదవ్ చేసిన కృషి విశేషం. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక విద్యాసంస్థలను స్థాపించి, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. మార్గదర్శకుడిగా యువతకు ఆదర్శంగా నిలిచారు. సామాజిక సేవలో కూడా ఆయన విశేష సేవలు అందిస్తున్నారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. యాదవ సమాజ అభివృద్ధికి, యువతలో చైతన్యం తీసుకురావడంలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయం. ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. "ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు.భవిష్యత్తులో ఇంకా ఎక్కువగా విద్యా, సామాజిక సేవలో పనిచేసి సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని పలు దేవాలయాల్లో వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు జరిగాయి. సీతారాముల కళ్యాణంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్‌ల ఆధ్వర్యంలో బాబుల్‌రెడ్డినగర్‌లో వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షులు సెంట్రింగ్ శంకర్, ఎస్.వెంకటేష్ కురుమ, సోమ శ్రీనివాస్‌గుప్తా, జగన్, మల్లేష్ పాల్గొని వేదపండితుల మంత్రోచ్చరణలతో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిని శాలువ వేసి ఘనంగా సన్మానించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ , మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ కలిసి కాటేదాన్, మైలర్ దేవ్ పల్లి డివిజన్లలోని వివిధ మండపాల వద్ద జరిగిన శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. కాటేదాన్, మైలర్ దేవ్ పల్లి ప్రాంతాల్లోని పలు ఆలయాలు, మండపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో కార్తీక్ రెడ్డి గారు మరియు వెంకటేష్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలుపుతూ, భక్తులతో కలిసి కల్యాణ వేడుకలను తిలకించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. నిర్వాహకులు నాయకులను సాదరంగా ఆహ్వానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మాట్లాడుత మర్యాద పురుషోత్తముడైన శ్రీరామచంద్రుని కల్యాణం లోక కల్యాణానికి ప్రతీక. రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఆ స్వామి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నాను. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో ధార్మిక, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి. భక్తి భావంతో పాటు సోదర భావంతో ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్ , మైసిరెడ్డి , రాజేష్ , కొంపల్లి జగదీష్ నేత, జె సునీల్ , భాస్కర్ నేత , శ్రీశైలం , మల్లేష్ , జగన్ , పోతురాజు రమేష్ , కార్తీక్ ముదిరాజ్ , రామ కృష్ణ , తిమ్మప్ప , బొంబాయి రవి , ప్రవీణ్ సన్నీ , నాని , అశోక్ కుమార్ , ప్రసన్న , పద్మ , పుష్ప , శేఖర్, నరేష్ , ప్రవీణ్ , దుర్గ ప్రసాద్ , శేఖర్, సాయి , కిషోర్ , సందీప్ , లింగం , సురేష్ , సంతోష్ , మరియు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రంలో దశమి సందర్భంగా ప్రత్యేక పూజలు..

**పత్రికలో చూసి మొదటిసారిగ గుబ్బెడి పత్తేపురం కి వెళ్లి దర్శించుకున్నభక్తురాలు సునీత**

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : ఈనెల 25న విగ్రహ స్థాపన జరిగిన గుబ్బడి పత్తి పురం లోని శ్రీ రాధాకృష్ణుని శనివారం నాడు దర్శించుకుని పూజలు చేయడం అది మొదటి భక్తురాలు కావడం తనకెంతో ఆనందంగా ఉందని శంకర్పల్లి మండలం అంగన్వాడి సూపర్వైజర్ సునీత గారు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాడు విలేకరులతో మాట్లాడుతూ సనాతన ధర్మం కు చెందిన శ్రీకృష్ణ గిరి పాదాల గుట్ట మల్లీ పూర్వవైభవం సంతరించుకొని జరిగిన శ్రీ రాధాకృష్ణ గోమాత దేవత విగ్రహాల స్థాపన పత్రికలో రావడం చూశాను అన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి పురాతన చరిత్రను వెలుగు లోకి తెస్తూ, గ్రామస్తుల అందరితో అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సేవ ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ ద్వారా తెలిసిందన్నారు. దారి తెలియని తనకు దారి చూపుతు తీసుకొని వచ్చి గుడి కోసం నరేష్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. చుట్టుపక్కల ప్రకృతి వాతావరణం ఎత్తయిన మట్టి కొండ చాలా ఆకర్షణీయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామ లక్ష్మయ్య, జంగయ్య, భూపతి రెడ్డి నీళ్ల జంగయ్య సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్, గ్రామ యువకులు హరి పూజారి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నార్సింగి హనుమాన్ దేవాయంలో సీతారాముల కళ్యాణం

**సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి**

గండిపేట(క్రైం మిర్రర్): నార్సింగి సర్కిల్ నార్సింగి హనుమాన్ దేవాయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పూజారి నందికంటి సునీల్‌కుమార్, భిక్షపతి, పద్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ పూజలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ ప్రెసిడెంట్ అశోక్‌యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సాయిరాం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లూరి ప్రభాకర్, క్యాతం సత్యనారాయణ, సునీల్, నాగేష్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, మహిళలు, చిన్నారులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చూడాలని స్వామివారిని వేడుకున్నారు. నార్సింగి గ్రామంతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజా అనంతరం కొత్తకాపు వెంకటరమణారెడ్డి భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను, అన్నప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# రామ నామ స్మరణతో మార్మోగిన శ్రీ రాజ శ్యామల అమ్మవారి దేవస్థానం





- వేదమంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీరామనవమి వేడుకలు
- పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి అనుగ్రహ భాషణం

గండిపేట(క్రైం మిర్రర్): కోకాపేటలోని విశాఖ శ్రీ శారదా పీఠంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. పీఠ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఉదయం శారదా చంద్రమౌళీశ్వర ఆరాధనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ ఆరాధన కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కళ్యాణోత్సవాన్ని దర్శించేందుకు వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. మహాస్వామివారు మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతిరూపమని, రామః విగ్రహవాన్ ధర్మః అనే వాక్యాన్ని ప్రస్తావించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను అనుసరించి జీవించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాముడు తన జీవన విధానంతో సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ధర్మాన్ని కేవలం బోధించడమే కాకుండా ఆచరణలో చూపించారని వివరించారు. రామాయణంలో ఉన్న బోధనలు ప్రతి వ్యక్తి జీవితానికి దిశానిర్దేశం చేస్తాయని, వాటిని పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా, వాటి ద్వారా మన నిత్యజీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. రాముడి ఆచరణను అనుసరించే సమాజమే రామ రాజ్యంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ చలపతి రావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ సీతారామమూర్తి, పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, జస్టిస్ బద్రీనాథ్, మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ, ఆర్ఎస్ఎస్ అఖిల భారతీయ సహధర్మ జాగరణ ప్రముఖ్ ఏలే శ్యామ్ కుమార్, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హారతులు, తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల దివ్య కటాక్షాన్ని పొందారు.

# ఆరెగూడెం ఉన్నత పాఠశాలలో ఎర్త్ అవర్ డే సెమినార్



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): ఎర్త్ అవర్ ప్రతి సంవత్సరం మార్చి 28న జరుపుకునే ప్రపంచవ్యాప్త పర్యావరణ కార్యక్రమం దీనిలో భాగంగా ఆరెగూడెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించడం జరిగినది ఈ సెమినార్లో ప్రధాన వక్తలు ఇనుముల వెంకటేశ్వర్లు నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మరియు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు మరియు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగులు మీరా మాట్లాడుతూ వాతావరణ మార్పుల గురించి అవగాహన పెంచడం మరియు మన భూమిని రక్షించాల్సిన అవసరాన్ని గుర్తు చేయడం లక్ష్యంగా ఉంటుంది. ఎర్త్ అవర్ 2007లో ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రారంభమైంది. ఆ సమయంలో లక్షలాది మంది ఒక గంట పాటు లైట్లు ఆఫ్ చేసి భూమికి మద్దతు తెలిపారు. అప్పటి నుండి ఇది 190కిపైగా దేశాలు మరియు ప్రాంతాల్లో జరుపుకునే ప్రపంచ ఉద్యమంగా మారింది. ఈ రోజున వ్యక్తులు, సమాజాలు పాఠశాలలు వివిధ సంస్థలు అవసరం లేని లైట్లను ఒక గంట పాటు (సాధారణంగా రాత్రి 8:30 నుండి 9:30 వరకు) ఆఫ్ చేస్తారు. ఇది విద్యుత్ పొదుపు మరియు పర్యావరణానికి హానికరమైన కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపై మన కట్టుబాటును సూచిస్తుంది. ఎర్త్ అవర్ కేవలం లైట్లు ఆఫ్ చేయడం మాత్రమే కాదు ఇది ప్రకృతి పట్ల బాధ్యత తీసుకోవాలని మనలను ప్రేరేపిస్తుంది. విద్యుత్ పొదుపు చేయడం, వ్యర్థాలను తగ్గించడం చెట్లు నాటడం నీటిని సంరక్షించడం వంటి పర్యావరణహిత అలవాట్లను అలవరుచుకోవాలని ఇది సూచిస్తుంది ఈ చిన్న చర్యలు పెద్ద మార్పును తీసుకురాగలవు. విద్యార్థులు మరియు యువత అవగాహన పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తారు. పాఠశాలలు పోస్టర్ తయారీ ప్రసంగాలు చర్చలు వంటి కార్యక్రమాలను నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచవచ్చు. ఎర్త్ అవర్ ప్రతి ఒక్కరికీ మార్పు తీసుకురాగల శక్తి ఉందని గుర్తు చేస్తుంది. మనమంతా కలిసి పనిచేస్తే, ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన భవిష్యత్తును నిర్మించవచ్చు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణేష్ శాస్త్ర ఉపాధ్యాయులు బసవేశ్వర రావు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రుక్మిణి ఆంగ్ల శాస్త్ర ఉపాధ్యాయులు వెంకన్న తెలుగు ఉపాధ్యాయులు శైలజ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



చౌటుప్పల్,మార్చి 28, క్రైమ్ మిర్రర్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని,రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశాలను నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వేసవి తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 54 కోట్ల 75 లక్షల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం పొందిందన్నారు. అమృత్ మిత్ర ప్రాజెక్ట్ కింద చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తద్వారా పట్టణంలో ఉన్న నీటి కొరతను తీర్చాలని కౌన్సిలర్లు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేటాయించిన బడ్జెట్‌ను ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి, పట్టణ పారిశుధ్య మెరుగుదలకు వినియోగించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ సభ్యులు నిర్ణయించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ అభివృద్ధికి కావలసిన అదనపు నిధులను మంజూరు చేయించుకుంటామని హామీ ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే వేసవి తాగునీటి ఇబ్బందులను అధిగమిస్తామని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వరలక్ష్మి బడ్జెట్ కి సంబంధించిన కాపీలను చదివి పాలకవర్గ సభ్యులకు వినిపించారు. అనంతరం అభివృద్ధి పనుల కేటాయింపులపై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ బడ్జెట్ సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వరలక్ష్మి, ఏఈ నితీష్ కుమార్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన వెంకటేశ్వర నగర్ డివిజన్ నాయకులు**

కూకట్ పల్లి, మార్చి 28 (క్రైమ్ మిర్రర్): శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా చెవిటి వాళ్లకు చెవుల మిషన్, హ్యాండీ క్యాప్ వారికి హ్యాండ్ స్టిక్స్, కాళ్లు లేని వారికి వీల్ చైర్స్, అందజేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాపి రెడ్డి నగర్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి, ప్రగతి నగర్ 1 అధ్యక్షులు మాచర్ల విష్ణు, వెంకటేశ్వర నగర్ అధ్యక్షులు డాన్ వెంకట్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సంపత్, నాగేందర్, పోశెట్టి, వంశీ, దీపక్, ఇమ్రాన్, రఫీక్, మహమూద్, పుష్ప, శివ గౌడ్, సుబ్బరాజు, గణేష్, రణధీర్ రెడ్డి, నరసింహ, విజయ్, కనకా రెడ్డి పలు బస్తీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువుమాదారంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

**259 మంది రోగులకు వైద్య సేవలు**

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నేలకొండపల్లి మండలంలోని చెరువుమాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గ్రామ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. తొలుత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి అమరగాని ఎల్లయ్య ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నందు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ సూర్యశారద (స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ పాషా (పిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ పావని (నేత్ర వైద్య నిపుణులు), డాక్టర్ ఎస్ టి రాణి (దంత వైద్య నిపుణులు), డాక్టర్ రుష్మిత ఎముకల వైద్య నిపుణులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్యులు శిబిరములో పాల్గొన్న మొత్తం శిబిరంలో పాల్గొన్న 259 మందిని పరీక్షించి 8 మందిని మెరుగైన వైద్యనిమిత్తం ఖమ్మం ఏరియా హాస్పిటల్ కు పంపించినట్లు వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎర్రయ్య, తహసిల్దార్ వి వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ భాషా, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ఎండి సన, డాక్టర్ ఎన్ నాగమణి, డాక్టర్ బి మాధవి, సిహెచ్ఓ పి శాంతిరాణి, హెచ్ఈఓ లు వీరన్న, చంద్రశేఖర్, నర్సింగ్ ఆఫీసర్ మార్తమ్మ, ఫార్మసిస్ట్ జ్యోష్న, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, నర్సింగ్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాల్) జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి**

కూకట్ పల్లి, మార్చి 28 (క్రైమ్ మిర్రర్): గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాల్) జన్మదిన వేడుకలు వివేకానంద నగర్ డివిజన్ శేషాద్రి నగర్ లో గల ఆయన నివాసంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి హాజరై ఆయనకు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంతో ఎల్లప్పుడూ 100 సంవత్సరాలు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని మనస్పూర్తిగా కోరుచున్నానని అన్నారు. రాజకీయంగా ఉన్నత పదవులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మనసు పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సూర్యనారాయణ, అఖిల్, శ్రీనివాస్, నరసింహారావు తదితరులు పాల్గొని దేశాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా ఆశా వర్కర్ల ఆగ్రహం

**హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక**

**బాలానగర్, మార్చి 28 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ మండలంలో ఆశా వర్కర్లపై జరిగిన అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిత, రేవతి తెలిపారు. ప్రజల ఆరోగ్య సేవలకు అంకితభావంతో పనిచేస్తున్న ఆశా వర్కర్లను ఈ విధంగా నిర్బంధించడం అన్యాయమని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆమె మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆశా వర్కర్లు చాలా కాలంగా తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని, కానీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన ఆశా వర్కర్లను విడుదల చేయాలని, వారిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించడం, పనికి తగిన గుర్తింపు ఇవ్వడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఎన్నికల సమయంలో




ఇచ్చిన హామీలను మరిచిపోకుండా అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య వ్యవస్థలో ఆశా వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో వారు అందిస్తున్న సేవలు అమూల్యమని పేర్కొంటూ, అలాంటి వారిని అణచివేయడం కంటే వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతన్నారు. ఈ సంఘటనపై ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు స్పందించి ఆశా వర్కర్లకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం . పి ఆర్ టి యు ఖమ్మం జిల్లాశాఖ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కరించాలని పి ఆర్ టి యు టి ఎస్ ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు కట్టా శేఖర్రావు నాయకత్వంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. 2025 మే నెలలో జరిగిన వృత్యంతర శిక్షణకు సంబంధించిన సంపాదిత సెలవు మంజూరు చేయాలని 2025 పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం ఇప్పించాలని కోరారు. కల్లూరు సబ్ కలెక్టర్ ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా పాఠశాలలను అదనపు సమయం నడపాలని ఒత్తిడి చేస్తూ చిన్న కారణాలతో షోకాస్ నోటీసులు సస్పెన్షన్లు చేస్తూ నోటీసులు జారీ చేస్తూ ఉపాధ్యాయులను ఆందోళన గురిచేస్తున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమల్లో ఉపాధ్యాయులు ఇతోధికంగా కృషి చేస్తున్న విషయాన్ని విన్నవించి ఇటీవల విధుల నుంచి తొలగింపబడిన భూక్య గౌతమి ఎస్ ఏ (ఇంగ్లీష్) మరియు కేజీబీవీ రఘునాథపాలెం ఎస్ ఓ లతలను విధుల్లోనికి తిరిగి తీసుకోవాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్



రావు తెలిపారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా శాఖ ఉపాధ్యక్షులు సోమ్లా లింగం సతీష్ గుడిపూడి శ్రీనివాసరావు తాళ్లూరి చంద్రశేఖర్ ఎన్ వెంకన్న ఖమ్మం నగర శాఖ ప్రధాన కార్యదర్శి శాంతా రెడ్డి ఖమ్మం అర్బన్ అధ్యక్షులు బి రవి కిరణ్ రాష్ట్ర నాయకులు ముప్పా వేణు మాధవరావు జిల్లా ఉపాధ్యక్షులు రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్

**మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని**

**సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతి పత్రం**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండలంలోని శనివారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 30న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ యూనియన్ ట్రేడ్స్ యన్స్ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం ఎంఈఓకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పదివేలు వేతనం ఇవ్వాలని, నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఏకరూప దుస్తులు అందించాలని, ప్రమాద బీమాను కల్పించాలని , ఈఎస్ఐ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్స్ తో వినతిపత్రం



చేయడం జరిగింది. పైన పేర్కొన్న డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని ఈనెల 30వ తారీఖున ఖమ్మం కలెక్టరేట్ ముందు ధర్నా చేయనట్టు ఈ ధర్నా నువ్వు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియూ మండల కార్యదర్శి వశపొంగ వీరన్న మాట్లాడుతూ 30వ తారీఖున జరిగే ధర్నాకు మండలం నుంచి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.




# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల పట్టాభిషేకం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, మార్చి 28 (క్రైమ్ మిర్రర్) :** శ్రీరాములవారి కళ్యాణానంతరం శనివారం స్వామివారి పట్టాభిషేక కార్యక్రమశీ అత్యంత వైభవోపేతంగా జరిగింది. కూకట్ పల్లి రామాలయంలోనూ, దీప్తి శ్రీ నగర్ లోని ఆలయంలో శ్రీ రాములవారి పట్టాభిషేకాన్ని భక్తజన సందోహం మధ్య వేద పండితులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై పట్టాభిషేక కార్యక్రమాన్ని తిలకించి, స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టిదినేష్ కుమార్, రంగమోహన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి శేషులు పొదిల విజయలక్ష్మికి నివాళి:- మంత్రి తుమ్మల

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ మాతృమూర్తి ముదిగొండ మండలం ఖానాపురం మాజీ సర్పంచ్ శ్రీమతి పొదిల విజయలక్ష్మి అనారోగ్య కారణాలతో చనిపోయారు.. ఆనాడు అందుబాటులో లేని కారణంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రాలేకపోయారు.. శనివారం ఖమ్మం చర్చి కాంపౌండ్ నందు ఉన్న పొదిల రవికుమార్ ఇంటికి వెళ్ళి వారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించిన గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు. అనంతరం వారి తండ్రి పొదిల దేవేంద్రనాథ్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .



# ఎన్కెపల్లి గ్రామంలో ఆధునిక గోశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన





**గండిపేట(క్రైం మిర్రర్):** మొయినాబాద్ మండలం ఎన్కెపల్లి గ్రామంలో ప్రతిపాదిత ఆధునిక గోశాల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం మంచిరేవుల గ్రామంలోని మచిలేశ్వర స్వామి ఆలయంలో శంకుస్థాపన నిర్వహించారు. పశు సంరక్షణ, పశుసంక్షేమం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఆధునిక గోశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంప్రదాయ విలువలను ఆధునిక శాస్త్రీయ విధానాలతో సమన్వయం చేస్తూ పశువుల ఆరోగ్యం, పర్యావరణ స్థిరత్వం, ప్రజల్లో గోసేవపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అమలు బాధ్యతను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)కు అప్పగించారు. మొయినాబాద్ మండలం ఎన్కెపల్లి గ్రామంలోని సర్వే నం.180లో ఉన్న సుమారు 99 ఎకరాలు 14 గుంటల ప్రభుత్వ భూమిని ఇందుకు కేటాయించారు. ఈ గోశాలలో కనీసం 1000 ఆవులను సంరక్షించేందుకు ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. బిఐఎస్ ప్రమాణాల ప్రకారం నిర్మించే గోశాల షెడ్లు, క్వారంటైన్ సౌకర్యాలు, అత్యవసర చికిత్స విభాగం, మిల్కింగ్ పార్లర్, పాల ప్రాసెసింగ్ యూనిట్ వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయబడతాయి. అలాగే అవుట్ పేషెంట్ విభాగం, శస్త్రచికిత్స గది, ఐసోలేషన్ వార్డులు, ఫార్మసీ, ఎక్స్-రే గది, పాథాలజీ ల్యాబ్ తదితర సౌకర్యాలతో కూడిన ఆధునిక పశువైద్య ఆసుపత్రి కూడా నిర్మించనున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పశువుల ఎరువుతో బయోగ్యాస్, సిఎన్‌జి ఉత్పత్తి చేసే ప్లాంట్, నీటి పునర్వినియోగం కోసం సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, 3--4 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. మేత సాగు కోసం 54 ఎకరాలకు పైగా భూమిలో పచ్చి మేత పంటలు సాగు చేయబడతాయి. ఇతర సౌకర్యాలలో పరిపాలనా భవనం, అంతర్గత సీసీ రహదారులు, పార్కింగ్, సిబ్బంది నివాస గృహాలు, గోపూజ కోసం ఆలయ సముదాయం, శాస్త్రీయ వ్యర్థ నిర్వహణ కోసం ఇన్సినరేషన్ యూనిట్ ఏర్పాటు చేయబడతాయి. సందర్శకుల కోసం సమీపంలోని చెరువును అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ ఎయిర్ థియేటర్, పిల్లల ఆట స్థలాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ.157 కోట్లు. హెచ్ఎండీఏ/హెచ్‌జీసీఎల్ ద్వారా ఈ ప్రాజెక్టును అమలు చేయనుండగా పనులు పూర్తయిన అనంతరం నిర్వహణ బాధ్యతను పశుసంవర్ధక శాఖకు అప్పగించనున్నారు.

## అధైర్య పడకండి.. అండగా ఉంటా..!

**-రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** మీకు ఎలాంటి సహాయం సహకారాలు అవసరం ఉన్న నేను ఉన్నా.. అధైర్య పడకండి అండగా ఉంటా.. అని కడ్తాల్ మాజీ జడ్పిటిసి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జరుపుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం సిద్ధిగారి సంతోష మరణించింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ట్రస్ట్ తరపున తక్షణ సాయంగా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ తమ వంతు సహాయంగా మృతురాలు కుటుంబ సభ్యులకు రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ సర్పంచ్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు మంగళపల్లి నరసింహ పాండు నాయక్ వెంకటేష్ శ్రీకాంత్ మహేష్ మురళి అంజి శ్రీకాంత్ రాఘవేందర్ శ్రీశైలం జంగయ్య జగన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల స్వైరవిహారం: ఎవరిది బాధ్యత?

**యాదాద్రి భువనగిరి, మార్చి 28(క్రైమ్ మిర్రర్):** నేటి సమాజంలో పసిపిల్లలు ఇంటి బయట అడుగు పెట్టాలంటేనే భయం. పాఠశాలకు వెళ్లే విద్యార్థి సురక్షితంగా ఇంటికి వస్తాడన్న నమ్మకం లేదు. వీధి చివర ఆడుకుంటున్న పసివాడిని కుక్కల గుంపు వేటాడుతుంటే, ఆ హాహాకారాలు వినే నాథుడే లేడు. యాదాద్రి భువనగిరిలో నాలుగేళ్ల బాలుడిపై జరిగిన దాడి కేవలం ఒక 'వార్త' కాదు, అది మన నాగరిక సమాజంపై జరిగిన దాడి. అభం శుభం తెలియని బాల్యం వీధి కుక్కల కోరలకు చిక్కి విలవిలలాడుతుంటే, అధికారం, వ్యవస్థ, చట్టం ఎందుకు మౌనంగా ఉన్నాయి? ప్రతిసారీ ఇలాంటి ఘటన జరిగినప్పుడు కొన్ని రోజులు హడావిడి చేయడం, ఆ తర్వాత మర్చిపోవడం పరిపాటిగా మారింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల సంఖ్య కోట్లలో ఉండటం, అందులోనూ భారత్ రేబీస్ మరణాల్లో అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. కుక్కల నియంత్రణ కోసం కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులు ఏమవుతున్నాయి? మున్సిపల్ యంత్రాంగం లెక్కల్లో చూపే స్టెరిలైజేషన్ (సంతానోత్పత్తి నియంత్రణ) క్షేత్రస్థాయిలో ఎందుకు కనిపించడం లేదు? కుక్కలను పట్టుకుని ఆపరేషన్ చేసి, మళ్లీ అదే వీధిలో వదిలేయడం వల్ల సమస్య ఎలా తీరుతుంది. జంతువుల పట్ల కనికరం ఉండాలి, అది మానవత్వానికి నిదర్శనం. కానీ, ఆ జంతు ప్రేమ మనుషుల ప్రాణాల కంటే మిన్న కావాలా? వీధుల్లో కుక్కలకు ఆహారం పెట్టే వారు, అవే కుక్కలు రేపు ఒక చిన్నారిని గాయపరిస్తే బాధ్యత వహిస్తారా? జంతు సంరక్షణ చట్టాల పేరుతో కుక్కలను తరలించకుండా అడ్డుపడే వారు, గాయపడిన పసిపిల్లల

జంతువుల హక్కుల గురించి మాట్లాడే మేధావులు, ఒక మనిషి 'జీవించే హక్కు' గురించి ఎందుకు మాట్లాడటం లేదు?



## మూసీ నది పునరుజ్జీవనం కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు...

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మంచిరేవులలో మూసీ నదీ తీరాన వెలిసిన పురాతన ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌లు భూమి పూజ నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ శంకుసాథపన కార్యక్రమం ఆదైవ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూరాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఆధ్యాత్మిక శోభతో పాటు మూసీ తీరం మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రజల పట్ల నిబద్ధత, సంకల్పం, చిత్తశుద్ధితో కూడిన పాలనే లక్ష్యమన్నారు. ప్రజలే దైవంగా, వారి ఆదేశాల మేరకు ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు.

## ప్రజల మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నాం

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల మంచినీటి కష్టాలను తీర్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్యలను వివరించి పరిష్కరించేలా చూస్తున్నామని ఏసీఎఫ్ సభ్యులు వెల్లడించారు. గత రెండు వారాల క్రితం భవానీనగర్ నీటి జలాశయంపై ఉన్న ట్యాంకర్ భారాన్ని తగ్గించాలని ఏసీఎఫ్ సభ్యులు జలమండలి అధికారులను కలిసి కోరారు. ఈ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని అధికారులు పీఅండ్‌టీ కాలనీ నీటి నింపే కేంద్రంలో కార్యకలాపాలను ప్రారంభించారన్నారు. దీంతో నీటిని నింపే రెండు కేంద్రాల మధ్య నీటి ట్యాంకర్ భారాన్ని సమర్థవంతంగా పంపిణీ చేస్తున్నారన్నారు. నీటి సరఫరాను మెరుగ్గా నిర్వహిస్తున్నారన్నారు. ఏసిఎఫ్ తమ సత్వర చర్యలు, మద్దతుకు జలమండలి అధికారులు తమ సంతోషాన్ని తెలిపారు. గంధంగూడ ప్రాంతంలో నీటి సమస్యలను గరిష్టస్థాయిలో తగ్గించగల శ్రీనివాసనగర్‌లోని 2ఎంఎల్ నీటి జలాశయాన్ని త్వరగా ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా సాయిబాలాజీనగర్, యాదయ్యనగర్‌లోని కొన్నిలేన్‌లలో కొత్త నీటి పైపులైన్లను ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులను ఏసీఎఫ్ సభ్యులు ఎమ్మెల్యే ప్రతిపాదన లెటర్‌ను సమర్పించారు. నిరంతరం తమకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌కి ఏసిఎఫ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఏసిఎఫ్ అధ్యక్షులు వినయ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, బాబు, వినోద్, రవి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

**గండిపేట(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ ఆవరనలో గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకోని మృతి చెందినట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని కిందకు దించి వివరాలు సేకరించేందుకు ప్రయత్నించడం జరిగిందన్నారు. మృతుడి వివరాలు ఇంకా తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.